క్లుప్తంగా

శాస్త్రోక్తంగా రాజరస హోమం



హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక 34వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్ ఆధ్వర్యంలో ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని వచ్చే ఎన్నికల్లో తిరిగి విజయం సాధించాలని కాంక్షిస్తూ దివారం రాజరస హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవర్‌పేటలోని శ్రీ కాంచి కామకోటి పీఠ హేలాపురి సంస్కృత వేద స్మార్త ప్రయోగ పాఠశాలలో తొలుత ఆళ్ల నాని గోపూజ చేశారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. జోశ్యుల చంద్రశేఖరేంద్ర శర్మ బ్రహ్మత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. మద్దాలి భాస్కర రావు, సీతంరాజు చక్రధర్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు, బొద్దాని శ్రీనివాస్, గుడిదేశి శ్రీనివాసరావు, కలవకొల్లు సాంబ పాల్గొన్నారు.

సీఎం జగన్, వెల్లంపల్లి త్వరగా కోలుకోవాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మేమంతా సిద్ధం యాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిని ఏలూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు మోటమర్రి సదానంద కుమార్ తీవ్రంగా ఖండించారు. మేమంతా సిద్ధం యాత్రకు అడుగడుగునా ప్రజల నుంచి జగన్‌కు లభిస్తోన్న ఆదరణ చూసి ఓర్వలేక ఆయనను మట్టుబెట్టేందుకు ప్రతిపక్షాలు దాడి చేయడం దారుణమన్నారు. సంక్షేమ పాలనతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిని రాజకీయంగా ఎదుర్కోలేకే పైశాచిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఇటువంటి భౌతిక దాడులను నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకూ సీఎం జగన్‌ను ఎవ్వరూ పాలేరని వివరించారు. దాడిలో గాయపడిన జగన్‌తో పాటు తమ ఆర్యవైశ్య నాయకుడు వెల్లంపల్లి శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు

ఏలూరు (టూటౌన్): మహిళలు తీరిక వేళల్లో ఏదో ఒక రంగంలో శిక్షణ తీసుకుని ఆర్థికంగా శక్తిమంతులు కావాలని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు కోరారు. స్థానిక సుందరయ్య కాలనీలో ఏవీఆర్ విజ్ఞానకేంద్రం, హేలాపురి బాలోత్సవం ఆధ్వర్యంలో ఆదివారం కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు వారు అందించిన నాలుగు కుట్టు మిషన్లతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు పూర్వపు అధ్యక్షుడు ఎస్ జగదీష్, అధ్యక్షుడు నేలపాటి రోహిత్ శిక్షణా కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కుట్టు శిక్షణ కేంద్రం పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. సభకు సుందరయ్య కాలనీ కమిటీ నాయకులు వి.సాయిబాబా అధ్యక్షత వహించారు.

సీఎం జగన్‌కు జై కొడుతున్న సర్వేలు

ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని



ఏలూరు టౌన్: ఏలూరు 12వ డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని



ఏలూరు (టూటౌన్) : 17వ డివిజన్‌లో బీసీ నాయకుల ప్రచారం

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక, ప్రజలంతా సీఎం జగనన్న పక్షాన ఉన్నారనే కక్షతో ప్రతిపక్ష కూటమి దుష్టపన్నాగాలకు తెరతీశాయని, ప్రజలంతా టీడీపీ కూటమికి ఓటుతో సమాధానం చెప్పాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు వన్‌టౌన్ 12వ డివిజన్ మంతెన రామయ్య మిల్లు సమీపంలో మాజీ కార్పొరేటర్ కాపా రఘు, పార్టీ నాయకులు కురెళ్ల రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరులో పార్టీ విజయానికి చేపట్టాల్సిన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారం చేపట్టటం ఖాయమంటూ అన్ని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని, తాము అధికారంలోకి రావటం కష్టమనే సంకేతాలతో చంద్రబాబు కూటమి కుట్రలు చేస్తున్నాయని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతూ ప్రజల నుంచి రోజురోజుకూ అనూహ్య స్పందన రావటంతో ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామో చెప్పుకోలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నారని, ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో నీచ రాజకీయాలు చేస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఇడా చైర్మన్, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యిసుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, పార్టీ క్లస్టర్–3, –1 అధ్యక్షులు మంచెం మైబాబు, సుంకర చంద్రశేఖర్, నాయకులు బుద్దాల రాము, అద్దేపల్లి నారాయణరావు, కాశపు నాగు, పెద్దాడ అనిల్, ఉసిరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బీసీ నాయకుల ప్రచారం

ఏలూరు (టూటౌన్): వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే బీసీ లంతా మళ్లీ పట్టం కట్టాలని కోరుతూ స్థానిక 17వ డివిజన్‌లో బీసీ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. బీసీలకు ఎన్నడూ లేని గౌరవం, ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని గుర్తు చేశారు. ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి ఆళ్ల నాని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కు బీసీలంతా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన వైఎస్సార్ సీపీకే బీసీలంతా మద్దతుగా నిలవాలని నాయకులు కోరారు. ఏలూరు అసెంబ్లీ పరిధిలో బీసీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బత్తిన మస్తాన్ రావు, ప్రచార కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్, ఏలూరు బీసీ సెల్ అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి, ఉపాధ్యక్షులు కాట్రు మాధవరావు, కడలి వెంకటేశ్వరరావు, బీసీ సెల్ కార్యదర్శి పేటేటి చిట్టిబాబు, బీసీ సెల్ కార్యదర్శి వీరంకి ఏడుకొండలు, బీసీ నాయకులు పెనుబోయిన చంద్ర, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంకురి వెంకటేష్, కార్యదర్శి ఘంటసాల వెంకటరమణ, పాతిన వలస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయం

ఏలూరు (టూటౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ అన్నారు. ఆదివారం ఏలూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తమ నాయకుడు వైఎస్ జగన్‌ను ఎదుర్కొనలేక ప్రతిపక్షాలు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రాజకీయంగా సవాళ్లు, ప్రతి సవాళ్లు ఎదుర్కొవాలే కాని, దాడి చేయడం సరికాదని హితవుపలికారు. దాడి ఖచ్చితంగా ప్రతిపక్షాల కుట్రగా ఆయన అభివర్ణించారు. విజయవాడ పర్యటనలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ పెద్ద ఎత్తున జనం సీఎం వైఎస్ జగన్‌కు నీరాజనాలు పలుకుతుంటే దాన్ని చూసి ఓర్వలేక అక్కసుతో తట్టుకోలేక ఈ దాడి చేశారని విమర్శించారు. ఎవరి లెక్కలు వాళ్లకి ఉన్నాయని, మే 13న ఈ రాష్ట్ర ప్రజలంతా వైఎస్ జగన్ అన్న తరుపున సరిచేస్తారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు కుట్ర రాజకీయాలు మానుకోవాలని సందీప్ హితవు పలికారు.

కాపు నేత పులి శ్రీరాములు ఖండన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడిని కాపు సంక్షేమ సేన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. దాడిపై పూర్తిస్థాయి విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో హింసకు తావు లేదని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పులి శ్రీరాములు కోరారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర



ద్వారకాతిరుమలకు పాదయాత్రగా వెళుతున్న పాలగూడెం వాసులు

ఏలూరు రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ పాలగూడెం వాసులు చిన్న తిరుపతికి కాలినడక చేపట్టారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఏలూరు రూరల్ మండలం పాలగూడెం సర్పంచ్ పత్యాల సునీత, ఉపసర్పంచ్ తూతా నిరంజన్, గోఖనేషు తదితరులతో సుమారు 30 మంది వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు కాలి నడకను ద్వారకాతిరుమల బయలదేరారు. ఈ సందర్భంగా వారిని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అభినందించారు. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం నెరవేరాలని పల్లెల్లో ప్రజలు తమ ఇష్టదైవాన్ని మొక్కులు కోరుతున్నారని చెప్పారు. పాలగూడెం వాసుల కోరిక వెంకటేశ్వరస్వామి తీర్చుతారని పార్టీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ అన్నారు.

జగనన్నకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలి



మోకాళ్లపై నిలబడి మొక్కుతున్న శివరావు, మోజెస్ తదితరులు

ఏలూరు టౌన్: సంక్షేమ పాలన అందిస్తూ ప్రజలకు మేలు చేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని, దుష్టశక్తుల ప్రభావం తొలగిపోయి ప్రజల దీవెనలతో మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఏలూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ వైఎస్‌పీ శివరావు ఆధ్వర్యంలో మండుటెండలో ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ గుండాల దాడిలో గాయపడిన సీఎం జగన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఏలూరు వన్‌టౌన్ రామకోటిలోని వాసు ఆలయంలో ఆదివారం మోకాళ్లపై నిలబడి మొక్కుకున్నారు. చేతిలో జ్యోతి వెలిగించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తోన్న ఆదరణ, ప్రేమ, ఆప్యాయతను చూసి ఓర్వలేక చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి చేసిన దాడులను ఖండించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ నగర అధ్యక్షుడు యల్లాపు మోజెస్, నాయకులు నందూరి వేణుగోపాల్, చుండూరి పూజి, తదితరులు ఉన్నారు.

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలి

జంగారెడ్డిగూడెం: అల్లరి మూకలను కట్టడి చేసి శాంతియుతంగా ఎన్నికలు సాగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు కోరారు. జంగారెడ్డిగూడెంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం జగన్‌పై రాళ్లతోటి దాడి దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో న్యాయం, ధర్మం అనే పదాలకు వైఎస్సార్ సీపీ హయాంలో అర్థం లభించిందన్నారు. మాటిస్తే పాటించుకోవడం, పోషించుకోవడం జగన్‌మోహన్ రెడ్డికి తెలిసిన విద్యని, ప్రజలను మాయ చేయడం, మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్యని వివరించారు. సీఎం జగన్ మానిఫెస్టోలో ఇచ్చిన విషయాలను అమలు చేసి రాష్ట్రప్రజల వద్దకు ఓటు అడగడానికి వెళితే ప్రజలు ఉప్పొంగిన ఉత్సాహంతో వస్తున్నారని చెప్పారు. జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇటువంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు.

అఖిల భారత మహాసభలు ప్రారంభం

పెదవేగి: ముండూరు క్షేత్రంలో యజ్ఞవల్క్య రాజాశ్రమ 66వ వార్షికోత్సవ అఖిల భారత మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రణవ పతాకావిష్కరణ నాయకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, స్వాములు మహాసభలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు ప్రణవ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తి



ఏలూరు(మెట్రో): అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చోడగిరి శ్రీనివాస్



ఏలూరు (ఆర్ఆర్‌పేట): మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావును సన్మానిస్తున్న డెమోక్రటిక్ పీఆర్‌టీయూ నాయకులు



ఏలూరు రూరల్ : కాట్లంపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

వాడవాడలా జయంతి కార్యక్రమాలు



ఏలూరు టౌన్: కొత్తగూడెం సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేసిన నాయకులు



ఏలూరు (టూటౌన్) : ఏలూరు బార్ అసోసియేషన్ హాలులో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం



ఏలూరు (టూటౌన్): ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో ..

ఏలూరు (టూటౌన్) : మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఫస్ట్ ఏడీజే జడ్జి జి.రామ్‌గోపాల్ అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ వంటి మహోన్నతుని అడుగుజాడల్లో నేటి తరం పయనించాలని సూచించారు. సీనియర్ న్యాయవాది జి.రోనాల్డ్ రాజు అంబేడ్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను వివరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పీడీ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎంఎం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు పి.రత్నరాజు, జనరల్ సెక్రెటరీ జి.తిరుపతి స్వామి, కలిసిపూడి రాజబాబు, ఎ.మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాదార్శనికుడు అంబేడ్కర్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహా దార్శనీకుడని వక్తలు కొనియాడారు. ఏలూరు నరసింహారావుపేటలోని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొరబండి బాబూరావు, కనికెళ్ల మురళీ కృష్ణ, జొన్నాదుల పోసిరాజు పాల్గొన్నారు.

- ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం దిజోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కోటదిబ్బ ఎస్ఆర్ వన్ వద్ద అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి యూనియన్ వ్యవస్థాపకుడు చిలుకూరి రమేష్ కుమార్, మహాత్మా గాంధీ విగ్రహానికి విశ్రాంతి ఉద్యోగ సంఘ నాయకులు గంగాధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు అధ్యక్షత వహించగా, యూనియన్ నాయకులు ఎస్ఎంవీ సుబ్బారావు, పీవీ రమణ, బి.నాగేశ్వరరావు, అసిర్ అప్పడు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- దొండపాడు పరివర్తన్ పాఠశాల, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో సంస్థ కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేడ్కర్ సిద్ధాంతాన్ని అవలంబిస్తూ ముందుకెళ్లాలని సూచించారు. విజయవిహార్ సెంటర్‌లోని బహుజన సేన కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మత్తే బాబి మాట్లాడారు. అంబేడ్కర్ విశిష్టతను వివరించారు. రాజు మాస్టార్, కోటేశామ్యూల్, గాజుల బాజీ, మల్లిపూడి రాజు, మావూరి పరమేశ్వరరావు, ఎరికిపాటి విజయ్, పిట్టా రాహుల్, డోలా శాంతి, మత్తే కుమార్, గొల్ల కిరణ్, నూకపెయ్యి కార్తీక్, ఎం ఇస్సాక్, ఎంపీటీసీ పి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. గాజుల భాజీ ఆధ్వర్యంలో మత సామరస్యంలో భాగంగా ఖురాన్, ఖర్జూరంలను నాయకులు అందజేశారు.
- సీపీఎం జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యుడు కె.శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ మాట్లాడారు. నాయకులు పిల్లి రామకృష్ణ, ఎం.సత్యనారాయణ, ఎం.ఇస్సాక్, జె.గోపి, ఎ.జాన్, జి.కోటేశ్వరరావు, ఎల్ సత్యనారాయణ, మీసాల సత్యం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఠిఎస్సీ,ఎస్టీ,బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు ఎం.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేతర అజయ్ బాబు మాట్లాడారు. మెల్లిపాక వెంకన్న, బొద్దుల వేణు, బాలరాజు, సోషల్ వర్కర్ నాగరాజు, రత్నబాబు, ధనలక్ష్మి, ఏసమ్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

- కొత్తబస్టాండ్ సమీపంలోని కిల్లీకొట్టు శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నవ సమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఎస్ సంజయ్ కుమార్, సోషల్ వర్కర్ యారం విజయ సునీల్, తవేరా డ్రైవర్స్ సంక్షేమ సంఘం నాయకులు డల్లి దుర్గారావు, రొంగల జగదీష్, కర్రి వేణు గోపాలరావు, మల్లిమొగ్గల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.
- ఏలూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో డిపో కార్యదర్శి పి.రాజు, గ్యారేజీ సెక్రెటరీ పి.మహేష్ కుమార్ అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. బహుజన ఎంప్లాయిస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఆర్ పౌలు, ఎస్ రవికుమార్, బీసీ నాయకులు రామసూరి తదితరులు పాల్గొన్నారు.
- బీసీ హక్కుల సాధన పోరాట వేదిక జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఆర్‌పేటలో కేవీపీఎస్ నాయకులు ఎం.ఇస్సాక్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడారు. నాయకులు పి.కిషోర్, ఉక్కుసూరి గోపాలకృష్ణ, మల్లిపూడి రాజు, కంది విశ్వనాథం, కె.లెనిన్, జి.కోటేశ్వరరావు, ఎల్ సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు ఎమ్మెస్ నారాయణ, ఆళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- పాతబస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ చిత్రాన్ని భారతీయ కరెన్సీపై ముద్రించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు సొంగా మధుసూదనరావు, చీలి వీరబాబు, కటారి రాజేష్, చొదిమెళ్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్

ఏలూరు(మెట్రో): దేశంలో ప్రజలకు పౌర హక్కులు, దళిత వర్గాలకు, వెనుకబడిన జాతులకు రిజర్వేషన్లు భారత రాజ్యాంగంలో పొందుపరిచి దశ, దిశ నిర్దేశంచేసిన మహనీయుడు భారతరత్న బీఆర్ అంబేడ్కర్ అని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు అన్నారు. పాత బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏలూరు తాలూకా అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్ రాజు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పూడి శ్రీనివాస్, ఎ.రవికుమార్, హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావును ఘనంగా సన్మానించారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతల ఆజాద్, ఎం రాంబాబు, ఆర్ వెంకట రామ్మోహనరావు, ఆర్ నాగేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

వివక్షను రూపుమాపడమే లక్ష్యంగా అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు అన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కేవీవీ సుబ్బారావు, పి.ఏ సురాజు, సయ్యద్ ముర్తుజీన్, ఎస్ సత్యనారాయణ, డీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి

ఏలూరు రూరల్ : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు వైఎస్సార్ సీపీ పాలనలోనే నెరవేరుతాయని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి, జాలిపూడి, కాట్లంపూడి, చాటపర్రు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. పీవీరావు, ముంగర సంజీవ్‌కుమార్, తేరా ఆనంద్, గుడిపూడి రఘు, కాకర్ల తంబి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఏలూరు టౌన్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ నాయకులు యల్లాపు మోజెస్ ఆధ్వర్యంలో ఏలూరు వన్‌టౌన్ 9వ డివిజన్ కొత్తగూడెం సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాటసారులు, ప్రయాణికులకు, స్థానికులకు చల్లటి మజ్జిగను అందించారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాన్, బాలాజీ, చేపల అనిల్, అక్కవరపు చిన్న, దొడ్డి నూకరాజు, ఇంద్రకాలిన పాండు, విజయ్, షేక్ దావూద్, నాని జయరాజు తదితరులు ఉన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	04,06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	36
కాకర కాయలు	34	కీరా దోస	30
బీరకాయలు	32	ఫ్రెంచ్‌బీన్స్	84
బీరకాయలు (పందిరి)	44	అల్లం	170
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36-42	పాలకూర	10
దొండకాయలు	20	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	16	బఠాణి	--
అనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	18
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	35
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	37
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	29

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	22
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	20
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	15
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	27
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	24
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	23
ఏలూరు -తిరుపతి	16.00	4830	33